# My first step in the world of Blogging

by Narendra Modi 14. April 2009 14:17



మిత్రులారా,

మీ ప్రియాతిప్రియమైన ప్రేమ, ప్రోద్బలం నన్ను ఈ సదా వికసిస్తున్న బ్లాగ్ ప్రపంచంలో అడుగుపెట్టేందుకు ప్రోత్సహించాయి.

ఈ రోజు ఏప్రిల్ 14, డా. బాబాసాహెబ్ అంబేద్కర్ 118వ జయంతి. సమాజంలోని అట్టడుగువర్గంలో జన్మించి, తను ఎదుర్కొన్న కష్టాలని, సవాళ్ళని అధిగమించిన ఆ మహనీయునికి నేను నివాళులర్పిస్తున్నాను. ఆయన చెప్పిన మంత్రం "మిమ్మల్ని మీరు విద్యావంతుల్ని చేసుకోండి, ఏకత్రితమవ్వండి, మీ హక్కులకోసం నిలబడండి."

బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా "మన రాజ్యాంగనిర్మాత" అయిన ఆయనని స్మరించుకోవడంతో పాటు, "ఎన్నికలు" అనే పండుగని కూడా మనం జరుపుకుంటున్నాం. గమనించవలసిన విషయం ఏమిటంటే, భారతదేశం ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్యం, ఎన్నికలు ఆ దేశంలో అతి పెద్ద పండుగ. సహజంగానే, పండుగలకి అనేక రంగులున్నట్టు ఎన్నికలకి కూడా ఎన్నో రంగులున్నాయి. అలాగే పార్టీలకి, వాటి అభ్యర్థులకి వారి వారి లక్ష్యాలు, ఆశయాలు ఉన్నాయి.

భారతదేశ పౌరుడు, ఓటరు అయినందుకు మనం ఒకే ఒక ఆశయాన్ని ఉంచుకోవాలి. "భారతదేశాన్ని ఇంకా శక్తిమంతంగా ఎలా చేయాలి?" భారతదేశాన్ని మరింత అభివృద్ధియుతం ఎలా చెయ్యాలి? పౌరులుగా మన ముఖ్యకర్తవ్యం మన ప్రజాస్వామ్యం మరింత శక్తిమంతంగా, వికసితంగా, సర్వసమీకృతంగా ఉండేటట్టుగా చేయడం.

ప్రతి ఓటరు హృదయంలో దేశంయొక్క మంచి మాత్రమే ఒకే ఒక భావనగా ఉండాలి.

మిత్రులారా, ఈ బ్లాగ్‌ద్వారా ఒకరినొకరు తెలుసుకోవడం కన్న, వివిధదృక్పథాలనుండి విషయాలని మనం వాదించి, చర్చించి, దర్శించడం చేస్తే, అది సామూహికచింతన వలన కలిగే ఆనందాలని అందిస్తుంది.

ఒక ఆలోచన సార్వజనీనమైన ఆలోచన కావచ్చును.

ఒక మనిషి వేసే ఒక్కడుగునుంచి అందరూ వేసే పెద్ద అడుగుల వరకూ

"నాది మంచిది" అనే పద్ధతి నుంచి "మంచి నాకు చెందుతుంది" అనే పద్ధతికి మనం మారదాం.

మిత్రులారా, రాబోయే రోజుల్లో మరిన్ని ఆలోచనలని మనం పంచుకుందాం. కానీ ఈనాటికింతే.
ఇప్పటికి శెలవ్.

Copyright © 2009 NarendraModi.com